బుధవారం 31 జులై2024

ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/




WANTED REPORTERS

మంగళవారం 30 జులై2024 ఈ-పేపర్ తెలుగు డైలీ ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL https://epaper.eyyaltynews.com/

విలేకరులు కావలెను

RNI NO T/TG/2024/1093

Cell: 7013794396

అతితక్కువ కాలంలో 65వేలకు పైగా రీడర్ల మనసు దోచుకున్న ఇయ్యాల్టి న్యూస్ లోకల్ 2 గ్లోబల్ ... ఈ పేపర్ డైలీ పత్రికలో పని చేయుటకు తెలంగాణ వ్యాప్తంగా విలేకరులు కావలెను. కనీస విద్యార్హత కలిగి జర్నలిజంపై ఆసక్తి, తెలుగులో టైప్ చేయగలవారై ఉండాలి. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలతో పాటు అన్ని మండలాల వారిగా విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత.. ఆసక్తి ఉన్న వారు వెంటనే సంప్రదించండి.

OFFICE ADDRESS
RRR MEDIA, PATELNGAR, AMBARPET, HYD-500013
email id.ramannews9@gmail.com








సీఎం రేవంత్ రెడ్డికి ఝలక్.. సొంత గూటికి చేరుకున్న గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి 2లో



తెలంగాణ గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ.. ఇయ్యాల ప్రమాణ స్వీకారం 2లో



పెండ్లి కాలేదు కానీ... 12 దేశాల్లో వంద మంది పిల్లలున్నారు.. టెలిగ్రామ్ సీఈవో సంచలన ప్రకటన 3లో



కేంద్ర ప్రభుత్వంపై 'సుప్రీం' ఆగ్రహం.. రూ.2లక్షల జరిమానా..! 3లో

# రైతుల నిరీక్షణకు తెర రుణమాఫీ సెకండ్ ఫేస్ ఫండ్ రిలీజ్

## లక్షన్నరలోపు రూ.6190.01 కోట్లు నిధులు జమ

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 30: అసెంబ్లీ ప్రాంగణంలో రైతు రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమం జరిగింది. రెండో విడత రైతు రుణమాఫీ నిధులు సీఎం రేవంత్ రెడ్డి విడుదల చేశారు. ఈ విడతలో రూ.లక్ష నుంచి లక్షన్నర వరకు రుణమాఫీ కానుంది. 6.4 లక్షల మంది రైతులకు రూ.6,190 కోట్లు జమ చేశారు. తొలివిడతలో 11.34 లక్షల మంది రైతులకు రూ.6,035 కోట్లు విడుదల చేయగా రుణమాఫీ ద్వారా ఇప్పటివరకు 17.75 లక్షలమంది రైతులకు లబ్ధి చేకూరింది. రెండు దశల్లో కలిపి రైతుల ఖాతాల్లో రూ.12,225 కోట్లు ప్రభుత్వం జమ చేసింది.**





ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ సోనియా, రాహుల్ ఇచ్చిన హామీ మేరకు రైతులకు రుణమాఫీ చేశామని అన్నారు. రూ.లక్షన్నర వరకు ఉన్న రైతుల రుణాలన్నీ మాఫీ చేశామని తెలిపారు. కార్పొరేట్ సంస్థల అధిపతులు బ్యాంకులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. రైతులకు వన్‌టైమ్ సెటిల్‌మెంట్ కాదు ఫుల్‌టైమ్ సెటిల్‌మెంట్ చేశామని వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు రూ.43 వేల కోట్ల వడ్డీ కట్టినట్లు వివరించారు. ఆర్థిక కష్టాలున్నా రైతులకు మేలు చేసిన భట్టికి అభినందనలు తెలిపారు.

అదే మా విధానం : కార్పొరేట్ కంపెనీలు ఈ పదేళ్లలో రూ.14 లక్షల కోట్లు ఎగవేశాయని రేవంత్ అన్నారు. రైతులు మాత్రం బ్యాంకుల నుంచి అప్పులు తెచ్చి సాగు చేస్తున్నారని తెలిపారు. అనేకమంది సొంత పొలంలోనే పురుగులమందు తాగి చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ రైతు కూడా ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోకూడదనేది తమ విధానమని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం చేసిన రూ.లక్ష రుణమాఫీ వడ్డీ కట్టేందుకే సరిపోయిందని చెప్పారు.

"వాణిజ్య, వ్యవసాయ బ్యాంకుల నుంచి కూడా వివరాలు సేకరించాం. అప్పుల్లో కూరుకుపోయిన రాష్ట్రం రుణమాఫీ చేయలేదని విమర్శించారు. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా రుణమాఫీ చేసి తీరాలని చెప్పా. రైతు రుణమాఫీ మా ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం. దేశ భద్రత, ఆహార భద్రతకు మా పార్టీ ప్రాముఖ్యత ఇచ్చింది. రైతుల కష్టాలను గుర్తించే నెహ్రూ ఆనాడు సాగునీటి ప్రాజెక్టులు నిర్మించారు. రైతులకు మేలు చేయాలనే ఇందిరాగాంధీ బ్యాంకుల జాతీయకరణ చేశారు. విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పనిముట్లు ఇచ్చిన ఘనత మా పార్టీదే. గిట్టుబాటు ధర ఇచ్చి రైతులను ఆదుకున్నది మా పార్టీ. ఆరు గ్యారంటీల అమలుకు మంత్రులందరూ అండగా నిలబడ్డారని రైతుల పట్ల మా చిత్తశుద్ధిని ఎవరూ ప్రశ్నించలేరని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు...

# వంజరులు కోల్పోయిన రిజర్వేషన్లు వెంటనే పునరుద్ధరించాలి

## వంజరి కుల జేఏసీ డిమాండ్



ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 30: వంజరులు కోల్పోయిన రిజర్వేషన్లు ప్రభుత్వం వెంటనే పునరుద్ధరించాలి వంజరి కుల ఐక్య కార్యాచరణ కమిటీ డిమాండ్ చేసింది.తార్నకలోని ఆ సంఘం రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వంజరి రిజర్వేషన్స్ –భవిష్యత్తు కార్యాచరణ పై చర్చించారు. శంకరన్ కమీషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా వంజరి కులస్తులను ఎస్. టి జాబితా చేరిస్తే వ్యకిగత కక్ష్యాలతో గత చెన్నారెడ్డి ప్రభుత్వం ఒక చీకటి రోజు జీవో ద్వారా వంజరులను ఎస్. టి జాబితానుండి బీసీ (డీ ) జాబితా లో చేర్చి వంజరుల పట్ల మరణశాసనం లిఖించిందని సమావేశంలో ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు.చెన్నారెడ్డి ప్రభుత్వం ఇచ్చిన జీవో ను రద్దు చేసి వంజర్లను ఎస్టీలలో పునరుద్ధరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పలు వంజరి సంఘాల ప్రతినిధులు కాలేరు విశ్వనాథం, ముజుకరి రవీందర్, పోత్నకు లక్ష్మీనారాయణ మహాదేవ్ ముండే, కాలేరు రూపసురేష్, దాత్రిక ధర్మరాజు, ఎదుగాని హరినాథ్, పిట్టల అంజయ్య, దాత్రిక కాశీనాథ్, కాలేరు యుగేంధర్, అనంతుల అనిల్ కుమార్, కాలేరు శ్రీనివాస్, విటల్ శ్రీనివాసరావు, బోనకర్ భూమయ్య, కరిపే సత్యం, మాస్టర్ శంకర్, కరిపే రవీందర్, రత్న కోటాజీ, కృష్ణ, పోత్నకు మహేష్, నవాతు ఆంజనేయులు, లవంగు శ్రీనివాస్, నవాతు రాజేందర్, బానుక బుచ్చిలింగం, అముద లింగారెడ్డితో పాటు ఉద్యోగ ఉపాధ్యాయులు, అడ్వకేట్లు, జర్నలిస్టులు వివిధ రిజిస్టర్ సంఘాల ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ గెలిచుంటే.....నేనే హోంమంత్రిని

## మల్లన్న సంచలన కామెంట్స్!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 30:** బీఆర్ఎస్ మళ్లీ గెలిస్తే తాను హోంమంత్రిని అయ్యేవాడినన్నారు మాజీ మంత్రి మల్లారెడ్డి. తమ పార్టీ అధికారంలోకి వస్తే తన లెవల్ వేరేగా ఉండేదన్నారు. ఇంకా ఏడాదికి నాలుగు సినిమాలు కూడా తీసేవాడినన్నారు. అసెంబ్లీ లాబీల్లో మీడియా ప్రతినిధులతో చేసిన చిట్ చాట్ లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మేడ్చల్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డి చేసిన వ్యాఖ్యలు మరో సారి చర్చనీయాంశమయ్యాయి. మంగళవారం మల్లారెడ్డి అసెంబ్లీ లాబీల్లో మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ చేశారు. బీఆర్ఎస్ ముచ్చటగా మూడోసారి గెలిస్తే తాను వేరే లెవల్ లో ఉండేవాడినంటూ ఆయన వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే తాను హోం మినిస్టర్ ను అయ్యేవాడినన్నారు. దీంతో పాటు ఏడాదికి నాలుగు సినిమాలు తీసే వాడినన్నారు. కొత్త



శాటిలైట్ ఛానల్ కూడా పెట్టేవాడిన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో హెం మంత్రి పదవి సీఎం రేవంత్ రెడ్డి దగ్గరే ఉందన్నారు.

# రైతుల ఆత్మహత్యలపై ఒక్క మంత్రి కూడా ఇప్పటివరకు స్పందించలేదు : పల్లా



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 30:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేయనున్న స్కిల్ యూనివర్సిటీ బిల్లు మంగళవారం శాసనసభ ముందుకు వచ్చింది. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ బిల్లు- 2024ను ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. బడ్జెట్ పద్దులపై శాసనసభలో మంగళవారం చివరి రోజు చర్చ జరుగుతోంది. మరో 19 పద్దులపై అసెంబ్లీలో చర్చిస్తూ మంత్రులు సమాధానం ఇస్తున్నారు. వ్యవసాయం, నీటిపారుదల, పంచాయితీ రాజ్, రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు, సంక్షేమ శాఖ పద్దులపై చర్చ జరుగుతోంది. మంగళవారం సైతం శాసనసభలో ప్రశ్నోత్తరాలు రద్దు చేశారు.

# ఘనంగా గోవిందనగర్ శ్రీ మైసమ్మ గుడి బోనాలు



**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 30:** ప్రతి ఏటా ఆషాడమాసంలో చివరి మంగళవారం నిర్వహించే గోల్నాక డివిజన్ గోవింద్ నగర్ శ్రీ మైసమ్మ గుడి బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ సీనియర్ నాయకుడు చింతల శ్రీనివాస్ ముదిరాజ్ హాజరై.. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. రు ఈ కార్యక్రమంలో కాలేరు రామచందర్, కాలేరు శివ, కాలేరు రాఘవేందర్, గోవింద్ వేణుగోపాల్, గోవింద్ వినయ్, వి రిషికేష్ తదితరులు ఉన్నారు.

# బీసీలకు ఇచ్చిన హామీలు కాంగ్రెస్ సర్కార్ వెంటనే నెరవేర్చాలి

## బీజేపీ ఓబీసీ మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు జి.ఆనంద్ గౌడ్






ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 30: ఓబీసీల పట్ల కాంగ్రెస్ సర్కార్ కక్ష్య సాధింపు చర్యలకు దిగుతోందని, వెంటనే బీసీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జి .ఆనంద్ గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో హైదరాబాద్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించి అనంతరం కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ...ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానం మేరకు బీసీలకు వెంటనే 42 శాతం రిజర్వేన్లు అమలు చేయలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా నాయకులు డాక్టర్ ఎన్.గౌతం రావు, సి.కృష్ణ యాదవ్, సంజయ్ ఘనతే, ఎం.శ్యామ్ రాజ్, అచ్చిని రమేష్ , జి.మల్లేష్, కె. శ్రీదర్, నాగభూషణంచారి, ఎస్.వెంకట్ స్వామి గౌడ్, కాలేరు రామోజీ వంజరి, నర్సింగరావు, రాజేష్, మధు యాదవ్ తదితరులు ఉన్నారు.

# కేసీఆర్ ఏ క్షణమైనా బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేసే ఛాన్స్

## మంత్రి కోమటిరెడ్డి హాట్ కామెంట్స్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 30:** ఎప్పుడు వచ్చామా అన్నది కాదన్నయా.. బుల్లెట్ దిగిందా లేదా' అనే డైలాగ్‌తో బీఆర్ఎస్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విమర్శలు కురిపించారు. మంగళవారం అసెంబ్లీలో మీడియా ప్రతినిధులతో మంత్రి కోమటిరెడ్డి చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎప్పుడొచ్చామా అన్నది కాదు బుల్లెట్ దిగిందా లేదా అనేది ముఖ్యమని.. అలాగే రాష్ట్రంలో మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందా లేదా అనేది ఇంపార్టెంట్ అని అన్నారు. మేము దింపిన బుల్లెట్ కేసీఆర్‌కి దిగిందని.. దీంతో ఆయన సీఎం సీటు పోయిందని సెటైర్ వేశారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రి ఎలాగో ప్రతిపక్ష నాయకుడు కుడా అంతేనని ఆయన సభకు హాజరుకాకపోవడం అంటే ప్రజాస్వామ్యాన్ని గౌరవించనట్టేనని అభిప్రాయం వ్యక్తం చేశారు. 83 ఏండ్ల ఖర్గే, ఆరోగ్యం బాగాలేకపోయినా సోనియా పార్లమెంటుకు హాజరవుతున్నారు. కేసీఆర్‌కు ఏమైంది.. సభకు ఎందుకు



హాజరవ్వడం లేదని ప్రశ్నించారు. సభకు రాకపోతే కేసీఆర్ రాజకీయాలు వదులుకున్నట్లేనని హాట్ కామెంట్స్ చేశారు. దేశంలో అర్ధరాత్రి వరకు సభ నడిపింది ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. కాంగ్రెస్ తెలంగాణలో మరోసారి ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని ధీమా వ్యక్తం చేశారు.

# బీఆర్ఎస్‌కు తప్పని నిరీక్షణ..

## ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై విచారణ మరోసారి వాయిదా

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 30:** బీఆర్ఎస్ పార్టీ గుర్తుపై గెలిచి పదవులకు రాజీనామా చేయకుండా కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ దాఖలు చేసిన పిటిషన్‌పై మంగళవారం హైకోర్టులో మరోసారి విచారణ జరిగింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్ల వెంకట్రావులపై అనర్హత వేటు వేసే విధంగా స్పీకర్‌కు ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్ తరపున గండ్ర మోహన్ రావు వాదనలు వినిపించారు. అనంతరం ఈ కేసు తదుపరి విచారణను తెలంగాణ హైకోర్టు ఆగస్టు 1కి వాయిదా వేసింది. కాగా, గతేడాది నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో దానం నాగేందర్, తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరి వేర్వేరు నియోజకవర్గాల నుండి పోటీ చేసి ఎమ్మెల్యేలుగా గెలుపొందిన విషయం తెలిసిందే.అయితే, రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారం కోల్పోవడంతో వీరు గులాబీ పార్టీకి గుడ్ బై చెప్పి అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో పార్టీ ఫిరాయింపుల చట్టం కింద వీరిపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ అసెంబ్లీ స్పీకర్‌కు ఫిర్యాదు చేసింది. అయితే, స్పీకర్ ఈ పిటిషన్‌పై ఎటువంటి యాక్షన్ తీసుకోకపోవడంతో బీఆర్ఎస్ హై కోర్టును ఆశ్రయించింది. బీఆర్ఎస్ గుర్తుపై గెలిచి పదవికి రాజీనామా చేయకుండా మరో పార్టీలోకి వెళ్లిన ఎమ్మెల్యేలపై ఫిరాయింపుల చట్టం కింద అనర్హత వేటు వేసేలా అసెంబ్లీ స్పీకర్ ఆదేశాలు ఇవ్వాలని బీఆర్ఎస్ హైకోర్టును కోరింది. తాజాగా, ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన హైకోర్టు.. తదుపరి విచారణను ఆగస్ట్ 1కి వాయిదా వేసింది.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 30:** గోల్నాక డివిజన్ కు చెందిన రాజమ్మ అనారోగ్యంతో బాధ పడుతూ ఓ ప్రైవేటు దవాఖానల్లో చికిత్స పొందిది. ఆమెకు సీఎం రిలీఫ్ నుంచి మంజూరైన రూ. 18 వేల విలువగల చెక్కులను మంగళవారం కార్పొరేటర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీఆర్ఎస్ నేత దూసరి శ్రీనివాస్ గౌడ్ బాధితురాలి కుటుంబసభ్యులకు అందజేశారు. మాజీ మంత్రి హరీశ్ రావు సిఫారసు లేఖలతో ఈ చెక్కును అందజేసినట్లు ఆయన తెలిపారు.



ఈ-పేపర్ తెలుగు డైలీ
# ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/
బుధవారం 31 జులై2024


## రేపటి నుంచి వచ్చే నెల 31వ తేదీ వరకు... శ్రీవారి పుష్కరిణి మూసివేత



ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, జూలై 30: తిరుమలలో శ్రీవారి ఆలయం వద్ద ఉన్న పుష్కరిణిని నెలరోజుల పాటు మూసివేస్తున్నట్లు టీటీడీ అధికారులు వివరించారు. టీటీడీ వాటర్ వర్క్స్ విభాగం ఆధ్వర్యంలో ఆగస్టు 1 నుంచి 31వ తేదీ వరకు పుష్కరిణిలోని నీటిని పూర్తిగా తొలగించి పైపులైన్ల మరమ్మతులు, సివిల్ పనులు చేపట్టనున్నట్టు తెలిపారు. ఈ కారణంగా నెల రోజుల పాటు పుష్కరిణి హారతి ఉండదని వెల్లడించారు. సాధారణంగా స్వామి పుష్కరిణిలో నీరు నిల్వ ఉండే అవకాశం లేదని, పుష్కరిణిలోని నీటిని శుద్ధి చేసి తిరిగి వినియోగించేందుకు అత్యుత్తమ రీసైక్లింగ్ వ్యవస్థ అందుబాటులో ఉందని చెప్పారు. నిరంతరాయంగా కొంత శాతం చొప్పున నీటిని శుద్ధి చేసి తిరిగి వినియోగించడం జరుగుతుందన్నారు. శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా ఒక నెల రోజుల పాటు పుష్కరిణిలో నీటిని తొలగించి చిన్న చిన్న మరమ్మతులను చేపట్టి పూర్తి చేస్తామన్నారు.

## రెండో విడత రుణమాఫీ చాలా సంతోషాన్ని ఇచ్చింది

### ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 30: లక్షన్నర రూపాయల వరకు రెండో విడత రుణమాఫీని మంగళవారం మధ్యాహ్నం అసెంబ్లీ ప్రాంగణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరయ్యారు. రెండో దశలో దాదాపు 7 లక్షల మంది రైతులకు రూ.7 వేల కోట్ల రుణమాఫీ చేస్తున్నారు. రుణమాఫీని మూడు విడతల్లో పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈనేపథ్యంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రెండో విడత రుణమాఫీ చాలా సంతోషాన్ని ఇచ్చిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రైతుల ఖాతాల్లోకి డబ్బులు జమ అవుతున్నాయన్నారు. వరంగల్ రైతు డిక్లరేషన్ లో చెప్పినట్టు మాఫీ చేస్తున్నామన్నారు. డిక్లరేషన్ ప్రకటించినప్పుడు చాలామంది అనుమానాలను వ్యక్తం చేశారని తెలిపారు. సాధ్యం కాదనుకున్నవాళ్లకి మేం రుణమాఫీ చేసి చూపిస్తున్నామని తెలిపారు. 1580 కోట్లు రైతు బీమా కింద ప్రభుత్వమే కడుతుందన్నారు. క్రాఫ్ ఇన్స్యూరెన్స్ 1350 కోట్లు చేయబోతున్నామన్నారు. రాష్ట్ర రైతులకు ఇవాళ పండగ రోజని తెలిపారు. బీఆర్ఎస్ లక్ష రూపాయల రుణమాఫీ నాలుగు విడతల చేసిందని గుర్తు చేశారు. చివరి విడత సగం వదిలేసిందని తెలిపారు. సాధ్యం కాదనుకున్న వాళ్ళకి రుణమాఫీ చేసి చూపిస్తున్నామన్నారు.

## గిరిజన సంక్షేమ శాఖపై ఏపీ సీఎం చంద్రబాబు సమీక్ష

### విద్యా పథకాలు.. వైద్యం..సంక్షేమ పథకాలపై ఆరా..



ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, జూలై 30: గిరిజన సంక్షేమ శాఖపై మంగళవారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. గిరిజన ప్రజలకు విద్యా పథకాలు, వైద్యం, సంక్షేమ పథకాలు అందించడంలో నేడు ఉన్న పరిస్థితులపై ఈ సమావేశంలో చర్చించారు. గత ప్రభుత్వం గిరిజన సంక్షేమాన్ని నిర్వీర్యం చేసిన విధానాన్ని సీఎం చంద్రబాబుకు స్వయంగా వివరించారు అధికారులు. గత ప్రభుత్వానికి గిరిజన సంక్షేమమనేది అత్యంత అప్రధాన్యత శాఖగా చూసిందని అధికారులు సీఎం చంద్రబాబు దగ్గర వెల్లడించారు.. 2014 నుంచి 2019 మధ్య అమల్లో ఉన్న పథకాలను వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని అధికారులు ఆవేదన వ్యక్తం చేశారు.. 2014-19 మధ్య కాలంలో గిరిజన విద్యార్థుల కోసం తెచ్చిన ఎన్టీఆర్ విద్యోన్నతి, అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకాలను వైఎస్ జగన్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని వెల్లడించారు.. అలాగే గిరిజనులకు సత్వర వైద్యం కోసం తెచ్చిన పథకాలను గత ప్రభుత్వం రద్దు చేసిన విధానంపై కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు.. గిరిజన ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు, అరకు కాఫీ మార్కెటింగ్, ఇతర గిరిజన ఉత్పత్తుల అమ్మకాలపై చర్చ నిర్వహించారు.

## ఏపీ హైకోర్టులో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు ఊరట






ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, జూలై 30: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టులో ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్?కు ఊరట లభించింది. వాలంటీర్లపై పవన్ చేసిన వ్యాఖ్యలపై గుంటూరులో ఆయనపై కేసు నమోదు అయింది. ఈ కేసు క్వాష్ చేయాలని పవన్ పిటిషన్ దాఖలు చేయగా.. విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం.. కేసు విచారణపై స్టే విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసు మాత్రమే కాకుండా ఇలాంటి మరికొన్ని కేసులపై ప్రభుత్వం రివిజన్ చేస్తోందని కోర్టుకు తెలిపిన అడ్వకేట్ జనరల్.. తదుపరి విచారణ 4 వారాలకి వాయిదా వేస్తునట్లు ఏపీ హైకోర్టు వెల్లడించింది. అలాగే, మరోవైపు ఏపీలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తన పరిధిలో ఉన్న శాఖల పని తీరును మెరుగుపరచడానికి కృషి చేస్తున్నారు. నేడు( మంగళవారం) పవన్ కళ్యాణ్‌తో అమెరికా కాన్సుల్ జనరల్ జెన్నిఫర్ లార్సన్ సమావేశం అయ్యారు. లార్సన్ టీమ్ ను ఆయన సత్కరించారు. ఏపీలో పెట్టుబడులు, అభివృద్ధి ప్రాజెక్టులపై ఇరువురి మధ్య ప్రత్యేక చర్చ కొనసాగింది.. ఉన్నత విద్యకు అమెరికా వెళ్లే యువతకు సహకారం ఇవ్వాలని పవన్ కోరారు. మారుతున్న సాంకేతికతను అందిపుచ్చుకునే నైపుణ్యం కలిగిన యువత రాష్ట్రంలో ఉన్నారు.. వారి ప్రతిభకు తగిన ఛాన్సులు అందించడంలోనూ, మార్గనిర్దేశనం చేయాలని కోరారు. పర్యావరణహితమైన కార్యక్రమాలకు ప్రోత్సాహం ఉంటుందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలిపారు.

## ఏపీ మద్యం స్కాంలో సంచలన అంశాలు.. నకిలీ హెూలోగ్రామ్ స్టిక్కర్లతో..!



ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, జూలై 30: ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. గత ప్రభుత్వంలో జరిగిన అవకతవలకపై వరుసగా శ్వేతపత్రాలు విడుదల చేశారు.. అందులో భాగంగా.. వైసీపీ సర్కార్ హయాంలో మద్యం అమ్మకాలపై కూడా శ్వేతపత్రం విడుదల చేశారు.. అవినీతి, అవకతవకలు జరిగాయంటూ దుయ్యబట్టారు.. ఎక్సైజ్ శాఖలో గత ప్రభుత్వ నిర్వాకాలు బయటపెట్టారు.. అయితే, మద్యం స్కాంలో ప్రభుత్వం దృష్టికి సంచలన వాస్తవాలు వస్తున్నాయట.. మద్యం శ్వేతపత్రంలో పొందుపరిచిన అంశాలకంటే భారీ ఎత్తున అక్రమాలు జరిగాయంటూ ఆధారాలు బయటపడుతున్నాయట.. నకిలీ హెూలో గ్రామ్ స్టిక్కర్లతో మద్యం అక్రమ సరఫరా జరిగినట్టు అభియోగాలు మోపుతున్నారు.. డిపోల నుంచి కాకుండా నేరుగా మద్యం ఉత్పత్తి కంపెనీల నుంచే దుకాణాలకు మద్యం బాటిళ్లను తరలించారని ఆరోపణలు వినిపిస్తున్నాయి..అక్రమ తరలింపు మద్యం బాటిళ్లపై నకిలీ హెూలో గ్రామ్ స్టిక్కర్లను అతికించినట్టు ప్రభుత్వానికి సమాచారం అందుతోందని చెబుతున్నారు. ఏడాదికి 13 కోట్ల 68 లక్షల మద్యం, బీరు బాటిళ్లకు హెూలో గ్రామ్ స్టిక్కర్ల టెండర్లలో గోల్ మాల్ జరిగిందంటున్నారు.. నకిలీ హెూలో గ్రామ స్టిక్కర్లతో మద్యం సరఫరా చేసేందుకే టెండర్లను పక్కదారి పట్టించినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి.. హెూలో గ్రామ్ టెండర్లపై విజిలెన్స్ విచారణలో కొత్త అంశాలు వెలుగుచూస్తున్నట్టు అధికారులు పేర్కొంటున్నారు. హెూలో గ్రామ్ స్టిక్కర్ల పేరిట భారీ స్థాయిలో స్కామ్ జరిగినట్టు గుర్తించారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యం బాటిళ్లకు వేసే హెూలో గ్రామ్ టెండర్లను కట్టబెట్టినట్టు విచారణలో వెల్లడైందట.. అనుభవం లేని కంపెనీలకు.. ఎక్స్ పీరియన్స్ సర్టిఫికెట్లు లేకుండానే హెూలో గ్రామ్ కంపెనీలకు బెవరేజెస్ కార్పోరేషన్ మాజీ ఎండీ వాసుదేవ రెడ్డి టెండర్లు కట్టబెట్టినట్టు విచారణలో తేటతెల్లం అయ్యిందంటున్నారు..

## తెలంగాణ గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ..ఇయ్యాల ప్రమాణ స్వీకారం



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 30:తెలంగాణ గర్నవర్‌గా నియామకమైన జిష్ణుదేవ్ వర్మ బుధవారం పదవీ ప్రమాణస్వీకారం చేయనున్నారు. రాజ్‌భవన్‌లో బుధవారం సాయంత్రం 5.03 గంటలకు ఆయన గవర్నర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టనున్నట్లు రాజ్‌భవన్ పేర్కొంది. రెండురోజుల కిందట కేంద్ర ప్రభుత్వం 9 రాష్ట్రాలకు కొత్త గవర్నర్లను నియమించిన విషయం తెలిసిందే. జిష్ణుదేవ్ వర్మ 2018 నుంచి 2023 వరకూ త్రిపుర రాష్ట్ర డిప్యూటీ సీఎంగా పని చేశారు. 1957 ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం రోజున జిష్ణుదేవ్ వర్మ జన్మించారు. అంతేకాదు గతంలో బాడ్మింటన్ అసోషియేషన్ ఆఫ్ ఇండియాకు అధ్యక్షుడిగా సేవలందించారు. ఈయన త్రిపుర రాజ కుటుంబానికి చెందిన కాగా.. రామ జన్మభూమి ఉద్యమ సమయంలో పార్టీ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సమయంలో పార్టీలో 1990లో చేరారు. ఆయన అప్పటి నుంచి ఆ పార్టీలో కీలకంగా వ్యవహరిస్తూ వచ్చారు. త్రిపుర ప్రభుత్వంలో ఆయన మంత్రిగా విద్యుత్, గ్రామీణాభివృద్ధి, పంచాయితీ రాజ్, ఆర్థిక, ప్రణాళిక, సైన్స్ అండ్ టెక్నాలజీ, పర్యావరణ శాఖల బాధ్యతలను నిర్వర్తించారు.

## సీఎం రేవంత్ రెడ్డికి ఝలక్.. సొంత గూటికి చేరుకున్న గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 30:ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు భారీ షాక్ తగిలింది. ఇటీవలే కాంగ్రెస్ పార్టీలో చేరిన గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తన మనసు మార్చుకున్నారు. మళ్లీ సొంతగూటికి చేరుకున్నారు గద్వాల ఎమ్మెల్యే. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను అసెంబ్లీలో కలిసి గులాబీ పార్టీలో కొనసాగుతానని ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి స్పష్టం చేశారు. ఇక కేటీఆర్‌ను కలిసిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ ఏడాది జులై 6వ తేదీన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి.. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్న సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి పాల్గొన్నారు. అయితే ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరడానికి ప్రధాన కారణం అని జూపల్లి కృష్ణారావు అని వార్తలు వినిపించిన సంగతి తెలిసిందే.

## సోదరుడిని చంపేసి.. మృతదేహాన్ని బైక్‌పై తరలించి ...చివరకు..?



ఇయ్యాల్టి న్యూస్, క్రైం, జూలై 30:భూతగాదాలు ఎంతటి దారుణానికైనా దారితీస్తాయి. భూతగాదాల కారణంగా సొంత అన్న దమ్ములే బద్ద శత్రువులుగా మారతారు. అంతేకాదు చంపుకున్న ఘటనలు కూడా ఎన్నో ఉన్నాయి. తాజాగా తెలంగాణ రాష్ట్రంలోని జోగులాంబ గద్వాల జిల్లాలో మరో ఘటన చోటుచేసుకుంది. భూతగాదాల కారణంగా సోదరుడిని హత్య చేసి.. గుట్టుచప్పుడు కాకుండా మృతదేహాన్ని మట్టుపెడదామనుకున్న ఇద్దరు అన్నదమ్ములు దొరికిపోయారు. వివరాలు ఇలా ఉన్నాయి%ౌ%జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం పెద్ద ధన్వాడ గ్రామానికి చెందిన మహేశ్వర్ రెడ్డి, శేషి రెడ్డి, చిన్ననాగి రెడ్డి అన్నదమ్ములు. వీరి మధ్య గత కొన్నేళ్లుగా ఆస్తి తగాదాలు ఉన్నాయి. గొడవల కారణంగా కొంతకాలం కిందట మహేశ్వర్ రెడ్డి ఊరు వదిలి వెళ్లిపోయాడు. నాగి రెడ్డి, శేషి రెడ్డి మాత్రం గ్రామంలోనే ఉంటున్నారు. అన్నదమ్ముల మధ్య గొడవలు మరింత పెరిగాయి. ఈ క్రమంలో నాగి రెడ్డి, మహేశ్వర్ రెడ్డి సోమవారం శేషి రెడ్డిని హత్య చేశారు. ఎవరికీ అనుమానం రాకుండా నాగి రెడ్డి, మహేశ్వర్ రెడ్డిలు బైక్‌పై శేషి రెడ్డిని మధ్యలో కూర్చోబెట్టుకుని మొహంపై ముసుగు కప్పారు. ఏపీలోని కర్నూల్ జిల్లా కొత్తకోట శివారులో మృతదేహాన్ని పడేసేందుకు తీసుకెళ్లారు. ముసుగు కప్పి ఉండడంతో అనుమానం వచ్చిన కొందరు వ్యక్తులు సెల్‌ఫోన్‌లో ఫొటోలు, వీడియోలు తీశారు. దీంతో బయపడిపోయిన నాగి రెడ్డి, మహేశ్వర్ రెడ్డిలు శవాన్ని అక్కడే వదిలేసి.. పోలీసుల ఎదుట లొంగిపోయారు. గుడూరు, సీ బెళగల్ పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని కేసు నమోదు చేశారు.

## సీఎం రేవంత్ వ్యాఖ్యలపై స్పందించిన మెగాస్టార్ చిరంజీవి.. గద్దర్ అవార్డులపై ఏమన్నారంటే?



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 30: తెలుగు సినిమా రంగానికి గద్దర్ అవార్డులు ఇస్తామని తాము చేసిన ప్రతిపాదన పట్ల టాలీవుడ్ నుంచి ఎలాంటి స్పందన రాకపోవడం తీవ్ర విచారకరమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మంగళవారం (జులై 29) డాక్టర్ సి.నారాయణరెడ్డి జాతీయ సాహిత్య పురస్కారం ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. గద్దర్ అవార్డులపై సినీ పరిశ్రమ మౌనంగా ఉండడం విచారకరమన్న రేవంత్ రెడ్డి, దీనిపై సినీ పరిశ్రమ పెద్దల నుంచి ఎలాంటి స్పందన రాకపోవడం చాలా బాధాకరమన్నారు. దీంతో సీఎం వ్యాఖ్యలు టాలీవుడ్ లో చర్చనీయాంశంగా మారాయి. దీనిపై సినీ ప్రముఖులు ఒక్కొక్కరుగా స్పందిస్తున్నారు. తాజాగా మెగాస్టార్ చిరంజీవి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై స్పందించారు. గతంలో గద్దర్ అవార్డుల ప్రదానోత్సవానికి మద్దతుగా తాను మాట్లాడిన వీడియోను ట్విట్టర్ లో షేర్ చేసిన చిరంజీవి.. 'తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు చొరవ తీసుకుని, సినిమా అవార్డులను పునరుద్ధరిస్తూ , సినీపరిశ్రమలోని ప్రతిభావంతులకు, ప్రజా కళాకారుడు గద్దర్ గారి పేరు మీదుగా ప్రతియేటా 'గద్దర్ అవార్డ్స్' ప్రకటించడం హర్షణీయం. తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన తర్వాత తెలుగు పరిశ్రమ తరపున, ఫిలిం ఛాంబర్, ప్రొడ్యూసర్ కౌన్సిల్ ఈ ప్రతిపాదనను ప్రతిష్టాత్మకంగా ముందుకు తీసుకువెళ్లేలా బాధ్యత తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను' అని రాసుకొచ్చారు. చిరంజీవి తన పోస్టుకు తెలంగాణ సీఎంవోను, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలుగు ఫిల్మ్ ఛాంబర్, తెలుగు ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ లను ట్యాగ్ చేశారు.

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

బుధవారం 31 జూలై 2024



# ట్రంప్‌ను ఇంటర్వ్యూ చేయనున్న ఎఫ్‌బీఐ

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 30: పెన్సిల్వేనియాలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో అమెరికా మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రసంగిస్తున్న సమయంలో ఆయనపై హత్యాయత్నం జరిగింది. ఆ ఘటనలో ప్రస్తుతం ఎఫ్‌బీఐ దర్యాప్తు చేపడుతోంది. అయితే ఆ దర్యాప్తులో భాగంగా ట్రంప్‌ను కూడా ఎఫ్‌బీఐ ఇంటర్వ్యూ చేయనున్నది. ఆ ఇంటర్వ్యూకు హాజరయ్యేందుకు ట్రంప్ అంగీకరించారు. కానీ ఆ ఇంటర్వ్యూ ఎప్పుడు ఉంటుందన్న తేదీని ఇంకా ప్రకటించలేదు. కానీ సాధారణ రీతిలోనే బాధిత వ్యక్తి ఇంటర్వ్యూ ఉంటుందని ఎఫ్‌బీఐ తెలిపింది. సంఘటన జరిగిన రోజున ఆయన కోణంలో ఎటువంటి అంశాలను గుర్తించారో తెలుసుకోనున్నట్లు ఎఫ్‌బీఐ స్పెషల్ ఏజెంట్ కెవిన్ రోజెక్ తెలిపారు. జూలై 13న జరిగిన దాడిలో ఎందుకు థామస్ మాథ్యూ క్రూక్స్ కాల్పులు జరిపాడన్న అంశాన్ని ఇంకా ఎఫ్‌బీఐ తేల్చలేకపోయింది.



## పెండ్లి కాలేదు కానీ...12 దేశాల్లో వంద మంది పిల్లలున్నారు.. టెలిగ్రామ్ సీఈవో సంచలన ప్రకటన

ఇయ్యాల్టి న్యూస్,వెబ్ డెస్క్, జూలై 30: ప్రముఖ మెసేజింగ్ యాప్ టెలిగ్రామ్ వ్యవస్థాపకుడు, సీఈవో పావెల్ దురోవ్ మంగళవారం సంచలన ప్రకటన చేశారు. తనకు వివిధ దేశాల్లో 100 మందికి పైగా సొంత పిల్లలున్నారని తన మిలియన్ల మంది సబ్‌స్క్రైబర్లకు చెప్పారు. తన బయోలాజికల్ పిల్లల గురించి పలు వివరాలను తన సుదీర్ఘ పోస్ట్‌లో వారితో పంచుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా 12 దేశాల్లోని 100 మందికి పైగా పిల్లలకు బయోలాజికల్‌గా తాను తండ్రినని తెలిపారు. ఈ విషయం ఈ మధ్యనే తెలిసిందని వెల్లడించారు. పెళ్లి కాకుండా ఇదంతా ఎలా సాధ్యమైందో ఈ పోస్ట్‌లో ఆయన వివరంగా రాశారు. వీర్యదానం ద్వారా 100 మందికి పైగా పిల్లలకు తాను బయోలాజికల్ తండ్రి అయ్యానని.. అంతేకాకుండా, తన పిల్లలు ఒకరినొకరు మరింత సులభంగా కనుగొనడానికి వీలుగా తన డీఎన్ఏను ఓపెన్ సోర్సింగ్ చేస్తానని చెప్పారు. 15 ఏళ్ల క్రితం తన స్నేహితుడు ఓ విచిత్రమైన రిక్వెస్ట్‌తో తన దగ్గరకు వచ్చాడని.. సంతానోత్పత్తి సమస్య కారణంగా తనకు, తన భార్యకు పిల్లలు పుట్టలేదని, తమకు బిడ్డ పుట్టడానికి క్లినిక్‌లో తన వీర్యాన్ని దానం చేయాలని కోరాడని ఆయన చెప్పారు. తను జోక్ చేస్తున్నాడేమో అనుకుని, గట్టిగా నవ్వేశానని %ా% కానీ, అతడు సీరియస్ గానే ఆ రిక్వెస్ట్ చేశాడంటూ టెలిగ్రామ్ సీఈఓ దురోవ్ తెలిపాడు. వీర్యదానం చేసేందుకు క్లినిక్‌కు వెళ్లినప్పుడు తనది అత్యంత నాణ్యత కలిగిన వీర్యం అని తేలిందని పావెల్ దురోవ్ వివరించాడు. ఈ క్రమంలోనే తనకు పెద్ద సంఖ్యలో వీర్యదానం చేయాలన్న అభ్యర్థనలు వచ్చాయని, మొదట్లో ఇదంతా విచిత్రంగా అనిపించిదని చెప్పారు. అనంతరం ప్రపంచవ్యాప్తంగా సంతానోత్పత్తి సమస్య ఉన్న జంటలకు సహాయపడుతుందని అర్థమైన అనంతరం.. ఆ సమస్యను సీరియస్‌గా తీసుకున్నానని చెప్పారు. అలా ఇప్పటివరకు 12 దేశాల్లో వందమందికి పైగా జంటలకు సంతానాన్ని అందించానని వెల్లడించారు. చాలా ఏళ్ల క్రితమే వీర్యదానాన్ని నేను ఆపినప్పటికీ.. ఇంకా ఫ్రీజ్ చేసిన నా కణాలతో ఎన్నో కుటుంబాలకు సంతానం కలిగిస్తున్నారని తెలుసుకున్నానని టెలిగ్రామ్ సీఈవో పావెల్ దురోవ్ చెప్పుకొచ్చారు. తన డీఎన్ఏను ఓపెన్ సోర్స్ చేయాలనే తన ఆలోచనను దురోవ్ బయటపెట్టాడు. భవిష్యత్‌లో తన బయోలాజికల్ పిల్లలకు ఏవైనా ఆరోగ్య సమస్యలు తలెత్తితే, ఉపయోగపడేందుకు వీలుగా తన డీఎన్ఏను ఓపెన్ సోర్స్ చేయనున్నట్లు దురోవ్ వెల్లడించారు.




## వెరైటీ దోశ అంట...చూసి ఛీఛీ అంటున్న నెటిజన్లు..



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, లై 30: సంప్రదాయ వంటకాలకు భిన్నంగా ప్రతిరోజు ఎన్నో రకాల వంటకాలు పుట్టుకొస్తున్నాయి. వింత వింత వంటకాలు, చిత్రవిచిత్రమైన రెసిపీలతో ప్రజల్ని ఆశ్చర్యాన్ని గురి చేసే వీడియోలు అనేకం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంటాయి. సోషల్ మీడియాలో వ్యూస్, పాపులారిటీ కోసం చాలా మంది ఇలాంటి వెరైటీ వంటకాలు ట్రై చేస్తూ రీల్స్ పేరిట జనాల్ని భయభ్రాంతులకు గురి చేస్తుంటారు. ఇలాంటి వంటకాలకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుంటాయి. తాజాగా, అలాంటి ప్రయోగమే చేశాడు ఓ వ్యక్తి. అతడు తమలపాకులతో వింత ప్రయోగం చేశాడు. ఇతడు చేసిన వంటకాన్ని చూసి నెటిజన్లు అవాక్కవుతున్నారు. చాలా మందికి మార్నింగ్ ఫేవరెట్ బ్రేక్‌ఫాస్ట్ దోశ.. ఇందులో చాలా రకాలు ఉన్నాయి. మసాలా దోశ, రవ్వ, పెసరట్టు.. ఇలా నోరించే వెరైటీలు ఎన్నో ఉన్నాయి. ఒక్కొక్కరికీ ఒక్కోటి ఇష్టం. ప్రస్తుతం జనాల మనసు విరిగిపోయేలా ఇక్కడ ఒక వ్యక్తి వింత దోశ తయారు చేశాడు. ఈదోశ పెరు పాన్ దోశ అంటున్నా డు. అనే ఇన్‌స్టా ఖాతా ద్వారా ఈ వీడియోను షేర్ చేశారు. వీడియోలో కనిపిస్తున్న వ్యక్తి.. ముందుగా ఆకు పచ్చ రంగులో ఉన్న పండిని పెనంపై వేసి గరిటతో రౌండ్‌గా తిప్పుతూ దోశ వేశాడు. ఆ తరువాత దానిపై పాన్‌లో వేసే మసాలా దినుసులన్నీ వేశారు. డ్రై ఫ్రూట్స్, టూటీ ఫ్రూటీ, చెర్రీలు, ఎండుద్రాక్ష, ఖుర్బానీ పండ్లు వంటివి కూడా ఒక క్రమమైన పద్ధతిలో వేస్తూ పోయాడు. దీంతో, వేడి వేడి దోశ రెడీ అయిపోయింది. ఆ తరువాత దాన్ని ప్లేట్‌లోకి తీసుకుని చీజ్, పాన్ సిరప్ కూడా వేశాడు.

## అక్క అతి తెలివికి హ్యాట్సాప్ .. వాషింగ్ మెషిన్‌ను ఎలా వాడేస్తుందంటే.!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 30: మన దేశంలో ప్రతిభావంతులకు కొరత లేదు. ఇంటి పని, వంటపని ఏదైనా సరే.. మనవాళ్లు మనసు పెడితే.. మంత్రం వేసినట్టుగానే పూర్తి చేసేస్తారు.. పనిని మరింత సులువుగా మార్చేందుకు కొందరు ఊహకందని ట్రిక్స్‌ప్లే చేస్తుంటారు. కొందరు సైకిల్‌ని బైక్‌లా మార్చేస్తారు కొందరు. బైక్‌ను కార్‌లా వాడేస్తారు మరికొందరు.. అలాంటి పని చేసిన ఓ మహిళ వాషింగ్ మెషీన్‌ను ఎలా వాడుతుందో చూస్తే మీరు ఆశ్చర్యపోతారు. వాషింగ్ మెషిన్ అంటే కేవలం బట్టలు మాత్రమే ఉతికేది కాదు.. ఇలా కూడా వాడొచ్చు అని నిరూపించింది. సదరు మహిళ వాషింగ్ మెషిన్‌ను వాడిన విధానం చూసి నెటిజన్లు షాక్ అవుతున్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే%ా%సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన ఈ వీడియోలో ఒక మహిళ వాషింగ్ మెషిన్‌ను వాడే విధానం చూసిన ప్రజలు తెగ నవ్వుకుంటున్నారు. సాధారణంగా ఎవరైనా వాషింగ్‌మెషిన్‌ను బట్టలు ఉతికేందుకు ఉపయోగిస్తారు. కానీ ప్రస్తుతం వైరల్ అవుతున్నఈ వీడియోలో ఓ మహిళ ఇందుకు పూర్తి విరుద్ధంగా వ్యవహరించింది. వాషిన్‌మెషిన్‌ను ఓపెన్ చేసిన ఆమె.. ముందుగా అందులో నీళ్లు పోసింది. ఆ తరువాత అందులో లిక్విడ్ పోస్తుంది. ఆ తర్వాత ఏకంగా ఇంట్లోని వంట పాత్రలన్నీ అందులో పడేస్తుంది. ఫైనల్‌గా మిషిన్ ఆన్ చేయగా.. గిరాగిరా వేగంగా తిరిగి పాత్రలు క్లీన్ అవుతాయి. ఇలా బట్టలు ఉతకాల్సిన వాషింగ్ మెషిన్‌లో ఆమె వంట పాత్రలు వేసి శుభ్రం చేసింది. అంతేకాదు.. డ్రైయర్‌లో వేసి వాటిని ఆరబెట్టింది కూడా.. ఇక వీడియో చూసిన జనాలు.. ఈమె అతి తెలివి చూసి అవాక్కవుతున్నారు.



## కేంద్ర ప్రభుత్వంపై 'సుప్రీం' ఆగ్రహం.. రూ.2లక్షల జరిమానా..!


ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, జూలై 30: సర్వోన్నత న్యాయస్థానం మంగళవారం కేంద్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. వన్ ర్యాంక్ వన్ పెన్షన్ పథకం ప్రకారం రిటైర్డ్ రెగ్యులర్ కెప్టెన్లకు చెల్లించే పెన్షన్‌కు సంబంధించి నిర్ణయం తీసుకోవడంపై జాప్యంపై మండిపడింది. తక్షణం బకాయిలు చెల్లించాలని ఆర్మీని ఆదేశించింది. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న పెన్షన్‌పై ఎలాంటి నిర్ణయం తీసుకోనందుకు కేంద్రాన్ని మందలించడంతో పాటు రూ.2లక్షల జరిమానా విధించింది. పెన్షన్ విషయంలో దాఖలైన పిటిషన్లను జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది.

పదవీ విరమణ చేసిన అధికారుల పెన్షన్ చెల్లింపులో కేంద్రం విఫలమైందన్న సర్వోన్నత న్యాయస్థానం.. నవంబర్ 14 వరకు సమస్యను పరిష్కరించాలని కేంద్రానికి గడువు ఇచ్చింది. లేకపోతే పెన్షన్ పెంపుపై తామే ఆదేశాలు ఇవ్వాల్సి వస్తుందంటూ కేంద్రానికి హెచ్చరికలు చేసింది. పెన్షన్ చెల్లింపులో ఇంకా ఎన్నాళ్లు జాప్యం జరుగుతుందంటూ ప్రశ్నించింది. 2021 నుంచి ఈ వ్యవహారంపై చర్చ జరుగుతోందని.. ఇంకా నిర్ణయం తీసుకోలేదని పేర్కొంది. నవంబర్ 14లోగా తుది నిర్ణయం తీసుకోకుంటే రిటైర్డ్ రెగ్యులర్ కెప్టెన్లకు 10శాతం పెన్షన్ పెంచేలా తామే ఆదేశాలిస్తామని స్పష్టం చేసింది. రూ.2లక్షల మొత్తాన్ని ఆర్మీ సంక్షేమ నిధిలో జమచేస్తామని చెప్పింది. అయితే, కేంద్రం తరఫున విచారణకు హాజరైన అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భట్టి వాదనలు వినిపించారు.




## క్లాస్‌లో పోర్న్ చూసిన విద్యార్థులు..అడ్డుకున్న ప్రిన్సిపల్ ను చితకబాదిన వైనం..

ఇయ్యాల్టి న్యూస్, క్రైం, జూలై 30: ఉత్తరప్రదేశ్‌లోని డియోరియా జిల్లాలోని ఓ ఇంటర్ కాలేజీలో ఆశ్చర్యకరమైన ఘటన వెలుగులోకి వచ్చింది. వాస్తవానికి.. కొంతమంది విద్యార్థులు తరగతి గదిలో మొబైల్‌లో పోర్న్ చూస్తున్నారు. దీంతో ప్రిన్సిపల్ మందలించారు. సెలవుల అనంతరం కొందరు విద్యార్థులు దారిలో చుట్టుముట్టి ప్రిన్సిపల్ ను చితక బాది.. డబ్బులు కూడా లాక్కెళ్లారు. బఘౌచ్‌ఘాట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మహంత్ త్రివేణి పర్వత్ ఇంటర్ కాలేజీలో ఈ ఘటన చోటుచేసుకుంది. అసలేం జరిగిందంటే.. కాలేజీలో ఏడో పీరియడ్ సమయంలో క్లాస్‌లోని కొందరు విద్యార్థులు ఇతర బాలికలతో కలిసి ఓ గదిలో కూర్చుని మొబైల్‌లో పోర్న్ వీడియోలు చూస్తున్నారు. ఇది గమనించిన ప్రిన్సిపాల్ విద్యార్థులను మందలించి.. మొబైల్ లాక్కోవడంతో పాటు ఎనిమిదో పీరియడ్‌లో మళ్లీ అలా చేయవద్దని సూచించారు. మొబైల్‌ను తిరిగి ఇచ్చేశారు. అయితే క్లాస్ ముగించుకుని ప్రిన్సిపాల్ బైక్‌పై ఇంటికి వస్తుండగా ఓ విద్యార్థి తన స్నేహితులతో కలిసి చుట్టుముట్టి కొట్టాడు. అంతే కాదు ఆ విద్యార్థి తనను తుపాకీతో బెదిరించి జేబులోంచి రూ.2200 తీసుకున్నాడని ప్రిన్సిపాల్ ఆరోపించారు. గట్టిగా అరవడంతో స్థానికులు వస్తారని బయపడి నిందితులు అక్కడి నుంచి పారిపోయారని తెలిపారు.



## 2025-26 నాటికి ద్రవ్య లోటు కట్టడి

### బడ్జెట్‌పై చర్చకు బదులిచ్చిన ఆర్థిక మంత్రి

ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, జూలై 30: 2024-25 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై సభలో మంగళవారం మాట్లాడిన వారితో పాటు బడ్జెట్ పట్ల ఆసక్తి కనబరిచిన సభ్యులందరికీ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ధన్యవాదాలు తెలిపారు. బడ్జెట్‌లో లోక్‌సభలో జరిగిన చర్చకు మంగళవారం ఆమె బదులిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో ఈ ప్రభుత్వానికి వరుసగా మూడోసారి అధికారం కట్టబెట్టిన దేశ ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతున్నానని చెప్పారు. ప్రజలు తమ ప్రభుత్వంపై పెట్టుకున్న విశ్వాసాన్ని నిలుపుకుంటామని, నిలకడైన వృద్ధి రేటుతో ప్రజలే కేంద్రంగా విధానాలకు రూపకల్పన చేస్తామని తెలిపారు. 2047 నాటికి వికసిత్ భారత్ నిర్మాణమే లక్ష్యంగా మనమంతా కలిసి పనిచేద్దామని నిర్మలా సీతారామన్ పిలుపు ఇచ్చారు. తాము ద్రవ్యలోటు కట్టడి లక్ష్యానికి అనుగుణంగా సాగుతున్నామని, 2025-26 నాటికి దాన్ని 4.5 శాతం దిగువకు తీసుకువస్తామని చెప్పారు.





## ఆగస్టు 12న సీబీఐ చార్జిషీట్ పరిశీలించనున్న ఢిల్లీ కోర్టు....ఢిల్లీ కోర్టులో లిక్కర్ కేసు విచారణ

ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, జూలై 30: ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, ఇతరులపై దాఖలు చేసిన సీబీఐ చార్జిషీట్‌ను ఆగస్టు 12న ఢిల్లీ కోర్టు పరిశీలించాలని నిర్ణయించింది. కేజ్రీవాల్‌తో పాటు మరో ఐదుగురు నిందితులపై సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) దాఖలు చేసిన అనుబంధ ఛార్జిషీట్‌ను ఆగస్టు 12వ తేదీకి పరిశీలించాలని రోస్ అవెన్యూ కోర్టు మంగళవారం నిర్ణయించింది.లిక్కర్ పాలసీ కేసులో మార్చి 21న ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు. అప్పటి నుంచి ఆయన తీహార్ జైల్లో ఉంటున్నారు. పలుమార్లు బెయిల్ పిటిషన్లు వేసినా.. తిరస్కరణకు గురయ్యాయి. ఆ మధ్య ట్రయల్ కోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింది. ఈడీ అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించగా.. దానిపై స్టే విధించింది. మరోసారి ఢిల్లీ హైకోర్టులో కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై దర్యాప్తు సంస్థల అభిప్రాయాన్ని న్యాయస్థానం కోరింది. మరోవైపు కేజ్రీవాల్ ఆరోగ్యంపై ఆప్ నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కుట్ర చేసి జైల్లో చంపాలని కేంద్రం యోచిస్తోందని ఆరోపించారు.



## వ్యూస్ లైక్స్ కోసం బురదలో నాగిని డ్యాన్స్ వీడియో వైరల్

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 30: ప్రస్తుతం రీల్స్ ట్రెండ్ నడుస్తోంది. చిన్న పెద్ద అనే తేడా లేకుండా రీల్స్ చేయడానికి ఏదైనా చేస్తున్నారు. ఎందుకంటే కొన్ని రకాల వీడియోలకు ఆసక్తికర వ్యాఖ్యలు, లైకులు వస్తాయి. దీంతో తము ఇంటర్నెట్ లో చాలా ఫేమస్ అవుతామని భావిస్తున్నారు కూడా. ప్రస్తుతం అందరూ రీల్స్ చేయడానికి ముఖ్య కారణం ఇదే. కొన్ని రకాల వీడియోలు ఆకట్టుకుంటాయి. వీటిని ఇది చూసిన తర్వాత ఒక్కోసారి ఆశ్చర్యానికి లోనవుతారు.. ఇలా ఎందుకు చేస్తున్నారు అని ఒక్కోసారి అనిపిస్తుంది. అలాంటి వీడియో ఒకటి ప్రస్తుతం ప్రజల్లో చర్చనీయాంశమైంది. నాగినీ డ్యాన్స్ అంటే ఎంత క్రేజో మనందరికీ తెలిసిందే. పెళ్లిళ్లలో ప్రజలు ఈ నృత్యాన్ని ఉత్సాహంగా చేయడం తరచుగా చూసి ఉంటారు. ఇటీవలి కాలంలో ఇలాంటి వీడియో జనాల్లో చర్చనీయాంశమైంది. ఒక జంట పాములా మారి నాగిలీ డ్యాన్స్ చేస్తున్నారు. అయితే ఈ నాగిని డ్యాన్స్ ను బురదతో కూడిన పొలంలో చేయడం విశేషం. ఇది చూసి చాలా మంది లైకులు, వ్యూస్ కోసం యువత వీర్రితలలు వేస్తుంది అని కామెంట్ చేస్తున్నారు.



## వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడిన ఘటనలో ఇప్పటికి 88 మంది మృతి

### జూలై 30.. 31న రెండు రోజుల పాటు సంతాప దినాలు ప్రకటించిన ప్రభుత్వం

ఇయ్యాల్టి న్యూస్, వయనాడ్, జూలై 30: వయనాడ్‌లో రుతుపవన వర్షాల కారణంగా సంభవించిన పలు కొండచరియలు విరిగిపడటంతో ఇప్పటివరకూ దాదాపు 88 మంది మరణించారు. 116 మంది తీవ్ర గాయాలతో ఉన్న వారిని రెస్క్యూ టీం కాపాడారు. మరోవైపు.. రాష్ట్ర ప్రభుత్వం జూలై 30, 31న రెండు రోజుల పాటు సంతాప దినాలు ప్రకటించింది. అంతేకాకుండా.. రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలు, వేడుకలను వాయిదా వేసింది. ఈ ప్రమాదంలో వందలాది మంది మట్టి, శిథిలాల కింద చిక్కుకుపోయారు. పదుల సంఖ్యలో మృతదేహాలను 30 కిలోమీటర్ల అవతల ఉన్న చలయార్ నదిలో తేలియాడుతుండగా పోలీసులు గుర్తించారు. ముండక్కై తేయాకు పరిశ్రమ పనిచేస్తున్న ఆరు వందల మంది కార్మికులు గల్లంతు అయ్యారు. వారి ఆచూకీ కోసం అధికారులు గాలిస్తున్నారు. ఇప్పటి దాక కార్మికుల జాడ తెలియలేదు.



ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/
04
బుధవారం 31 జులై2024

చూసి ముర్వాలే

# ఎన్టీఆర్ 'దేవర' సెకండ్ సాంగ్ లిరిక్స్ లీక్ చేసేసిన లిరిసిస్ట్.. రొమాంటిక్ మెలోడీ రానుంది..



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 30: ఎన్టీఆర్ దేవర సినిమా కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఎన్టీఆర్, జాన్వీ కపూర్ జంటగా కొరటాల శివ దర్శకత్వంలో దేవర సినిమా ఫుల్ మాస్ గా తెరకెక్కుతుంది. సెప్టెంబర్ 27న ఈ సినిమాని గ్రాండ్ గా పాన్ ఇండియా రిలీజ్ చేయబోతున్నారు. ఇప్పటికే రిలీజ్ చేసిన ఒక మాస్ సాంగ్, గ్లింప్స్ తో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి.గత కొన్ని రోజులుగా దేవర సెకండ్ సాంగ్ రిలీజ్ అవుతుందని వార్తలు వస్తున్నాయి. ఎన్టీఆర్ %-% జాన్వీ పై ఇటీవల థాయిలాండ్ వెళ్లి మరీ ఓ రొమాంటిక్ మెలోడీ సాంగ్ ని చిత్రీకరించారు. ఆ పాటే ఇప్పుడు రిలీజ్ కాబోతుందని సమాచారం. తాజాగా దేవరలో పాటలు రాసిన రామజోగయ్య శాస్త్రి తన ట్విట్టర్ లో.. 'తంగం అంతరంగం.. హాయిగా.. ఉయ్యాలూగుతున్నట్టుంది..' అనే లిరిక్స్ రాసి ఇప్పుడే విన్నాను. త్వరలోనే వచ్చేస్తుందిలే అని పోస్ట్ చేసారు.ఆ లిరిక్స్ చూస్తుంటే రొమాంటిక్ మెలోడీ సాంగ్ ఎన్టీఆర్, జాన్వీలపై ఉండే సాంగ్ అని అర్థమవుతుంది. ఈ సినిమాలో జాన్వీ క్యారెక్టర్ పేరు తంగం అని గతంలో జాన్వీ పోస్టర్ రిలీజ్ చేసినపుడు చెప్పారు. తంగం అంటే బంగారం అని అర్థమట. ఇప్పుడు తంగం అంటూనే సాంగ్ రాసుకున్నారు. ఈ సాంగ్ కోసం ఎన్టీఆర్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తునారు. అనిరుధ్ ఈ సినిమాకు మ్యూజిక్ ఇస్తున్న సంగతి తెలిసిందే.

# అల్లు అర్జున్, ప్రభాస్‌తో పోటీపడతాడా..?



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 30: ఇద్దరూ పాన్ ఇండియా హీరోలే.. ఇద్దరూ యూత్‌లో క్రేజీ కథానాయకులే.. అయితే ఒకేసారి ఈ ఇద్దరూ పోటీపడితే.. ఇద్దరి సినిమాలు ఒకే నెలలో వస్తే ఎలా వుంటుంది? ఎస్..త్వరలో అలాంటి పోటీ ఈ మధ్య వుంటుదేమోనని ఎక్స్‌పెక్ట్ చేస్తున్నారు ట్రేడ్ విశ్లేషకులు. అల్లు అర్జున్ హీరోగా, సుకుమార్ దర్శకత్వంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్న చిత్రం పుష్ప-2. మైత్రీ మూవీ మేకర్స్ అండ్ సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా అత్యంత భారీ వ్యయంతో నిర్మిస్తోంది.అల్లు అర్జున్-సుకుమార్ కలయికలో రూపొంది ఘనవిజయం సాధించిన పుష్ప దిరైజ్‌కు ఇది సీక్వెల్. అయితే మొదట్లో ఈచిత్రాన్ని ఆగస్టు 15న ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు నిర్మాతలు. అయితే షూటింగ్, అండ్ పోస్ట్ ప్రొడక్షన్ బ్యాలెన్స్‌గా వుండటంతో డిసెంబర్ 6న విడుదల చేస్తున్నట్లుగా ప్రకటించారు. అయితే తాజాగా ఈ చిత్రం మళ్లీ ఏప్రిల్ 10, 2025కు పోస్ట్ పోన్ అయ్యిందని ఊహాగానాలు వినిపించాయి. ముఖ్యంగా నార్త్ ఇండియాలో ఈ చిత్రం విడుదల ఏప్రిల్‌కు వాయిదా పడినట్లుగా ప్రచారం అవుతోంది. అయితే తాజాగా ప్రభాస్ మరో పాన్ ఇండియా చిత్రం రాజాసాబ్ గ్లింప్స్‌తో విడుదల చేయడంతో పాటు విడుదల తేదిని కూడా ప్రకటించారు నిర్మాతలు.మారుతి దర్శకత్వంలో పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రం విడుదల ఏప్రిల్ 10న వుంటుందని ప్రకటించారు. హారర్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం రూపొందుతుంది. పాన్ ఇండియా సినిమాగా రిలీజ్ అవుతున్న ఈ చిత్రం విడుదల తేది ప్రకటించడంతో మళ్లీ పుష్ప-2 రిలీజ్ డేట్ హాట్ టాపిక్‌గా మారింది. ఒక వేళ నిజంగానే పుష్ప-2 విడుదల తేది కూడా ఏప్రిల్ 10 లేదా ఆ నెలలోనే వుంటే రాజాసాబ్‌తో పోటీపడక తప్పదు. లేదంటే పుష్ప-2 డిసెంబరు 6నే పాత డేట్ ప్రకారమే రావాల్సి వుంటుంది. అలా కాకుండా ఒకే నెలలో అల్లు అర్జున్, ప్రభాస్‌లో వస్తే బాక్సాఫీస్ వద్ద ఓ ఆసక్తికరమైన పోటీ తప్పదు..!




## రెట్రో లుక్‌లో హన్సిక మోత్వానీ..


### బ్లాక్ డ్రెస్‌లో రెడ్ రోజెస్‌తో అందంగా

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 30: హన్సిక మోత్వానీ తన లేటెస్ట్ ఫోటోలను ఇన్?స్టాలో షేర్ చేసింది. బ్లాక్ కలర్ డ్రెస్?లో, రెట్రో లుక్?లో చాలా క్యూట్?గా కనిపించింది.

## చీరలో మస్తాబయిన .... యాంకర్ స్రవంతి అందాలు..



యాంకర్ స్రవంతి తాజాగా ఇలా చీరకట్టులో అందాలు ఆరబోస్తూ ఫొటోలు పోస్ట్ చేసి వైరల్ అవుతుంది.



## జ్యోతిరాయ్ ఆంటీ లేటెస్ట్ పిక్..' సోషల్ మీడియాలో ప్రెజెంట్ పోరగాళ్ల ఆరాధ్య దేవతనట !

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 30: గుప్పెడంత మనసు సీరియల్ లో జగతి మేడంగా ఫాలోయింగ్ పెంచుకున్న జ్యోతిరాయ్..ఆ తర్వాత సోషల్ మీడియాలో అంతకుమించి ఫాలోవర్స్ సొంతం చేసుకుంది...సోషల్ మీడియాలో ప్రెజెంట్ పోరగాళ్ల ఆరాధ్య దేవత అయినట్లు పలువురు కామెంట్లు చేస్తున్నారు.



వామ్మో..

## సుహానా ఖాన్ ధరించిన హెయిర్ క్లిప్ ధర తెలిస్తే షాకే..!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 30: సుహానా ఖాన్ .. ఈ పేరు గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. బాలీవుడ్ బాద్‌షా షారుక్ ఖాన్ , గౌరీ ఖాన్ దంపతుల గారాల పట్టి. ఇటీవలే 'ది ఆర్చీస్' వెబ్‌సిరీస్ ద్వారా ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లోకి అడుగుపెట్టింది. నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ తనకు సంబంధించిన విషయాలను ఎప్పటికప్పుడు అభిమానులతో పంచుకుంటుంటుంది ఈ స్టార్ కిడ్. తన స్టేటస్‌కు తగ్గట్లుగానే నిత్యం ట్రెండీ, ఖరీదైన దుస్తుల్లో నెట్టింట ఆకర్షిస్తుంటుంది. తాజాగా ఈ భామ ధరించిన హెయిర్ క్లిప్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.ఇటీవలే సుహానా ఓ పార్టీకి వెళ్లింది. అందుకు సంబంధించిన కొన్ని ఫొటోలను సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేసింది. సాధారణంగా సుహానా ధరించే దుస్తులు, ఇతర యాక్సెసరీల ఖరీదు లక్షల్లో పైమాటే ఉంటుంది. ఇప్పుడు ఈ లెదర్ హెయిర్ క్లిప్ ధర కూడా అంతే. ఇది అంతర్జాతీయ లగ్జరీ బ్రాండ్ ప్రాడా కు చెందినది. దీని ఖరీదు 600 యూఎస్ డాలర్లు. అంటే మన భారత కరెన్సీలో రూ.50,238 అన్నమాట. ఇక ఈ ఫొటోల్లో సుహానా ధరించి హ్యాండ్ బ్యాగ్ కూడా నెటిజన్లను ఆకర్షిస్తోంది. దాని ఖరీదు ఏకంగా లక్షల్లో ఉంది. ఆ బ్రాండ్ అధికారిక వెబ్‌సైట్ ప్రకారం.. సుహానా ధరించి హెర్మేస్ మినీ కెల్లీ 28 బ్యాగ్ ధర 26,570 అమెరికన్ డాలర్లుగా ఉంది. అంటే మన భారత కరెన్సీ ప్రకారం.. అక్షరాలా రూ.22 లక్షలన్నమాట. ఈ స్టార్ కిడ్ ధరించిన వస్తువుల ధరలు చూసి నెటిజన్లు ఒక్కసారిగా నోరెళ్లబెడుతున్నారు. ఎంత స్టార్ కిడ్ అయితే మాత్రం.. తలకు ధరించే క్లిప్‌కు, హ్యాండ్ బ్యాగ్‌కు ఇంత డబ్బు ఖర్చు చేస్తారా..? అంటూ ట్రోల్స్ చేయడం మొదలు పెట్టారు. ప్రస్తుతం సుహానా ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.



## ప్రిన్సెస్ లుక్‌లో సంయుక్త మీనన్.. ఒక్కో ఫొటోలో సామ్ లా కనిపిస్తూ

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 30: హీరోయిన్ సంయుక్త మీనన్ తన లేటెస్ట్ ఫోటోలను ఇన్?స్టాలో షేర్ చేసింది. గోల్డెన్ కలర్ లెహంగాలో ఆమె ప్రిన్సెస్?లా కనిపించింది.

PUBLISHED AND PRINTED BUY K.RAKESH. ON BEHALF OF RRR MEDIA ..Editor : RR RATHNA, Address.Patel Nagar Chowrastha, Amberpet, Hyderabad,Telangana - 500013.
RNI NO. T/TG/2024/ 1093 ..Mobile No : 7013794396, 9949152838 ,Website : www.eyyaltynews.comEMAIL ..ramannews9@gmail.com.